







# నీతికథ

మినీకథ

పోలాప్రగడ జనార్దనరావు

నేనాయింటి కొచ్చేసరికి చాల చిన్న పిల్లని. బొద్దుగా తెల్లగా ఉండేదాన్ని. తేరగా వచ్చాను కదా అని యింటాయన నన్ను హీనంగా చూడకుండా ప్రేమగానే చూసేవాడు. నేనూ అన్ని విధాల ఆయనపట్ల గౌరవాన్ని ప్రదర్శించేదాన్ని. ఏడాది ఇట్టే గడిచిపోయింది.

ఎందుకో తెలియదు కాని నాకు కీళ్ళ నొప్పులు వచ్చాయి. బక్కగా చిక్కిపోయాను. ఉన్న అందమంతా అంతమయింది. దాంతో యింటాయనకు నా మీద ప్రేమ సన్నగిల్లింది. గెస్టులు ఎవరైనా వస్తే వాళ్ళ ముందర నన్ను తిరగనిచ్చేవాడుకాదు. ఇదివరకు నా గురించి గర్వంగా నలుగురికీ చెప్పుకునే ఆయనకి నా ఉనికి అసహ్యాన్ని కలిగించడం తనిపెట్టా. డాక్టరి దగ్గరికి తీసుకువెళ్ళడం డబ్బు దండగని మానేసాడు. ఇదే తన కడుపున పుట్టిన బిడ్డకు ఈ వ్యాధి వస్తే వైద్యం చేయకుండావుండేవాడా అని వాపోయేదాన్ని. అయినా నా వెర్రిగాని "పూర్వజన్మ సుకృతం" ఉండాలి అనుభవించడానికి అనుకొని సరిపెట్టుకొని నా బాధ్యత నిర్వహించటంలో నేనెప్పుడూ బద్ధకించేదాన్ని మాత్రం కాదు.

కాలం ఒక్కలావుంటే కథే లేదు.

నా కీళ్ళ నొప్పులు మరీ ఎక్కువ










యాయి.

ఆ రోజు నా జీవితంలో మర్చిపోలేని రోజు. నా జన్మ చరితార్థకం అవడానికి భగవంతుడు నాకు అవకాశం కల్పించిన రోజు.

సాయంత్రం యింటాయన నన్ను కార్లో షికారుకు అన్నట్టు బయటకు తీసుకువెళ్ళాడు. నాకు ఆశ్చర్యం వేసింది, నా మీద యింత ప్రేమ ఏమిటా అని. ఊరికి దూరంగా తీసుకెళ్ళాడు. ప్రక్కనే కూర్చోపెట్టుకొని ఏవేవో తినిపించాడు. ఆత్రుతతో తింటూ నన్ను నేను మర్చిపోయా.... అంతే! ఒక్కసారి కారు స్టార్టు చేసిన శబ్దానికి తలెత్తి చూశా ....అప్పుడర్థమయింది. పిరికివాడు – నన్ను వదిలించుకుందుకా యింత ప్రేమ ఒలకపోసాడనుకొని నీరసంగా నవ్వుకున్నా. దావలేక బతక లేక కాలం వెళ్ళబుచ్చుతున్నా.

నాకంటూ చరిత్ర వుంటే సువర్ణాక్షరాలతో రాసుకోవలసిన రోజు ఆసన్నమయింది.

ఆ రోజు రాత్రి – కీళ్ళ నొప్పులు బాధతో కీచురాళ్ళు అరుస్తున్నట్టున్నాయి. ఎవడో మనిషి రోడ్డుమీద చచ్చినట్టు పడున్నాడు. దూరంనుంచి ఏదో కారు వెలుతురు దగ్గరవుతోంది. ఒక్కసారి గుండె ఆగిపోయే శబ్దం చేస్తూ ఆగిపోయింది కారు. అంత పెద్ద కారులో ఒంటరిగా ఉన్నాయన మెల్లగా తోరు

మెలకువ గొప్పది !
నిద్ర మత్తులో నిర్మించుకున్న
సౌఖ్యహర్మ్యాలని ధ్వంసం చేసి
స్వప్నంగా మిగిల్చి వెళ్ళే ఆతుణం - మెలకువ !
చీకటి తటి మధ్య
శూన్యంగా వుండే ప్రపంచాన్ని
దృశ్యంగా మలచి
చూపు ప్రసాదించి వెళ్ళే ఆ కిరణం - మెలకువ !
నాగలి చాళ్ళలో పీనుగులా పడివున్న విత్తు
వేళ్ళుతన్నుకుంటూ మొలకెత్తడం - మెలకువ !
బావిలో బంధించబడి
నిశ్చలనంగా బతికిన నీళ్ళు
బయటికి పాకి పొలాల మధ్య వరిగెత్తడం - మెలకువ !
మెలకువ గొప్పది.
మెలకువతో వెలిగే దీపం చూపు గొప్పది !
మెలకువ చూపుకి,
అరచేతిమీద కాయకాసిన రక్తం
ఇంకా మొలవని విత్తులా -
మెలకువ చూపులో అయితే,
చెక్కిళ్ళమీద ఆగిపోయిన కన్నీటి చుక్క
ఇంకా అంటుకోని అగ్గిపుల్లలా గుంటుంది !

నందిని సిధారెడ్డి                                        మెలకువ!








తెరచుకొని ఒగి రోడ్డుమీద పడున్న మనిషి దగ్గరకు వచ్చి చూస్తుడు వేలు ముక్కు దగ్గర పెట్టి చచ్చాడో బతికాడో పరీక్ష చేస్తున్నాడు.... ఆ ఆయన మరెవరో కాదు నా బ్రతుకుని పూర్తికి దూరంగా ఒంటరిగా వదిలేసిన మహాను భావుడు. ఒక్కసారిగా నా ఆలోచనలకి అంతరాయం కలిగింది. క్రింద పడున్న మనిషి నా మాజీయజమాని కాలరు పట్టు కొని కత్తిచూపిస్తూ ఈజీగా డబ్బు గుంజడానికి ప్రయత్నిస్తున్నాడు. చంప డానికైనా వెనుకాడని వాడిలా భయం కరంగా బలంగా వున్నాడు ఆ దొంగ. వెంటనే నాలో ఘర్షణ ప్రారంభమ యింది, నేనంటూ ఏదైనా సాయం చేయ గలనా అని. మళ్ళీ అసలు నేనెందుకు సాయం చెయ్యాలనిపించింది. కాని వెంటనే నా జాతి నెత్తురు నన్ను మేల్కొలిపింది. నాలో నరనరంలో బలాన్ని పూరించింది. అసలు సాయం చెయ్యాలన్న ఆలోచనవల్లే యింత ఆరో గ్యం వచ్చింది. నిజంగా సాయం చెస్తే నా జన్మ తరిస్తుందనుకుంటూ బలంగా, కీళ్ళులేని కాళ్ళు ఈడ్చుకుంటూ అక్కడికి వెళ్ళా. ఊపిరిని గట్టిగా పీల్చుకొని ఓపికను మరింత ఒడిగట్టు కొని ఘోరంగా అరుస్తూ ఆ దొంగ కాలిని బలంగా నా యిష్ట మొచ్చినట్టు కొరకడం మొదలెట్టా. హఠాత్తుగా జరి గిన ఈ సంఘటనతో ఆ దొంగ కంగారు పడ్డాడు. నా జన్మ సార్థక మయింది, అంతే నాకు గుర్తుంది...!

"టామీ! టామీ!" అంటూ బక్క చిక్కి ఘోరంగా చచ్చిపోయిన కుక్క దగ్గర ఏడుస్తూ, దాని విశ్వాసాన్ని మంచితనాన్ని చచ్చిన తరువాత గుర్తిం చాడు, తన జాతి లక్షణంగా ఆ బ్రతి కున్న మనిషి. ❋